



# చెరువులను మింగేస్తున్నారు..



(ఆర్ సిఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 3)

గత ప్రభుత్వం లో నీటిపారుదల శాఖను పట్టించుకోక పోవడంతో ఆక్రమణదారుల కన్ను చెరువులమీదపడింది గత ఐదేళ్లు గా ఇరిగేషన్ శాఖా అధికారులను కూర్చోబెట్టి సంబందీత శాఖా అధికారులకు జీతాలు ఇచ్చారని రైతులు విమర్శిస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోని భూగర్భ జల మట్టం పెరిగేందుకు చెరువులలో పెరిగిన చెట్లను తొలగించి చెక్ డ్యాములను నిర్మించి కరువు బారిన బడిన రైతన్నలు పంటలు పండిచుకునే విదంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతుంటే మరోపక్క కొంతమంది స్వార్ధపరుల అక్రమార్కుల చెరలో చెరువులు కుంచించుకుపోతున్నాయి. ఆ చెరువు పరిదిలోని గ్రామాల్లో సాగవుతున్న భూములకు ఈ చెరువులు నిండితేనే భూ గర్భ జలాలు పెరిగి బోర్లు ద్వారా నీరు వచ్చేది. అయితే ఈ క్రమంలోనే సాగు నీటి చెరువులను కాపాడాల్సిన నీటి పారుదల, రెవిన్యూ శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువులపై గ్రామాల్లోనే కొందరు స్వార్ధపరుల కన్ను పడింది. పుల్లలచెరువు మండలంలోని రాచకొండ రెవిన్యూ పరిధిలోని ఉమ్మడివరం గ్రామ ఇలాకాలో ని 292 సర్వేనెంబర్ 91 ఎకర 74 సెం.ఎకరాల విస్తీర్ణం పైగా ఉన్న కొండారెడ్డి చెరువు సుమారు 20 శాతం మేర అక్రమార్కుల చేతుల్లోకి వెళ్ళిందని కొంతమంది ప్రజల ఆరోపణలు లేకపోలేదు. కొన్ని సంవత్సరాలనుండి ఈ చెరువు ఆక్రమణ అప్రతిహాసంగా సాగుతోంది. స్వార్ధ పూరిత రాజకీయాలతో, స్థానిక ప్రజా ప్రతినిధుల అండతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ సానుభూతి పరులు చెరువును ఆక్రమించి వివిధ పంటలను సాగు చేసుకుంటున్నారు. ఫలితంగా ఏటేటా కొండారెడ్డి చెరువు కుచించుకుని పోతోంది. దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ చెరువు సంవత్సరంలో ఒకసారి నిండితే ఆ చెరువు ఆయకట్టు క్రింద సాగయ్యే కొన్ని వందల ఎకరాలలోని బోర్లకు భూగర్భ జలమట్టం పెరిగి సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుండేది. కానీ స్వార్ధపూరిత ఆలోచనలు, పట్టించుకోని అధికారులు, పర్యవేక్షణ చేయని ఇరిగేషన్ అధికారుల సహకారంతో చెరువులు ఏటేటా అక్రమార్కుల చెరలో బంధీలుగా మారుతున్నాయి. ఈ చెరువు పూర్తి విస్తీర్ణం, సర్వే నెంబర్ తదితర వివరాలు గ్రామ స్థాయిలో పనిచేసే రెవిన్యూ అధికారులు తమకు అంతగా అవగాహన లేదని బదులివ్వడం గమనార్హం. ఈ ఒక్క చెరువు మాత్రమే కాకుండా మండలంలోని ప్రధాన చెరువులు ఆక్రమణదారులు ఆక్రమించుకుని పంటలు సాగు చేస్తున్నా రెవిన్యూ అధికారులు ఆ వైపు తొంగి చూడడం లేదు. ఆక్రమణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇలా చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే సామాన్య జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అసహనం చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో ఆక్రమణలకు గురవుతున్న చెరువులను అక్రమార్కులనుండి విడిపించాలని రైతులు కోరుతున్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల | | నెల్లూరు

# వరద ముంపు ప్రాంతాలకు ఆహార ప్యాకెట్లు సిద్ధం

### కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3

గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విజయవాడ ప్రాంతం చెరువులను తలపించేలా ఉంది.వరద ముంపు గ్రామాల ప్రజలు ఆకలితో అలమటిస్తున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా నుండి విజయవాడకు మంగళవారం సుమారు లక్షా 20 వేల ఆహార ప్యాకెట్లు దాతల సహకారంతో పంపించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం జరిగిందని ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు.అందులో భాగంగా ఏ 1 కన్వెన్షన్ సెంటర్,బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఆహార పాకెట్స్ ను సిద్ధం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం ఉదయం పరిశీలించి,అధికారులకు సూచనలు చేశారు.తొలుత జిల్లా కలెక్టర్ ఏ 1 కన్వెన్షన్ సెంటర్ ను సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్ ను పరిశీలించి ఆహారంను స్వయంగా తిని చూశారు.

సకాలంలో వరద బాధితులకు ఆహార పాకెట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.విజయవాడకు తరలించే ఆహారాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులో గల బచ్చల బాలయ్య కళ్యాణ మండపంను సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్ ను పరిశీలించి ఆహారంను తిని చూశారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ సుబ్బారెడ్డి,డిఆర్డిఏ పిడి శ్రీమతి వసుంధర, డిటీసీ శ్రీమతి సుశీల, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం డిడి శ్రీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాగు వస్తే వసతులు కరువు...!

- దోర్నాల మండలంలో తీగలేరు వాగు ప్రవాహంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్
- దశాబ్దాలుగా పాలకుల మాటలు నీటి మూటలుగా మారిన వైనం
- గంటవానిపల్లి వై.చర్లోపల్లి గ్రామాల రాకపోకలకు అంతరాయం - వాగు రాకడతో ప్రధాన రహదారి మార్గమే మళ్లింపు





పెద్దదోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 3

నల్లమల్ల అడవి ప్రాంతంలో అలాగే మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీగలేరు వాగు పొంగిపొర్లింది.దీంతో మండలంలోని వైచర్లోపల్లి గంటవాని పల్లి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా బంద్ కావడంతో ఆయా గ్రామాల ప్రజలు పలు రకాల ఇబ్బందులకు గురికావడం జరిగింది.ముఖ్యంగా తీగలేరు వాగు నల్లమల అటవీ ప్రాంతం నుండి మొదలై గుండ్లకమ్మ నదిలో కలుస్తుంది. నదీ ప్రవాహ మార్గంలో భాగంగా పైన తెలిపిన గ్రామాలతో పాటు ప్రధాన రహదారి అయిన దోర్నాల మార్కాపురం రహదారిలో చిన్న దోర్నాల వద్ద బ్రిడ్జి నిర్మాణం జరగకపోవడంతో అక్కడ ఉన్నటువంటి లో లెవెల్ బ్రిడ్జిమీదుగా ప్రవాహం జరిగేటువంటి పరిస్థితి గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతూ ఉన్నది.అయితే ఎక్కువ వర్షాలు పడినప్పుడు వాగు ఉధృతితో రోడ్డు మార్గం పైన ప్రవాహం ఉండటంతో పలు వాహనాలకు రాకపోకలు ఇబ్బంది కలగటం చేత దోర్నాల మార్కాపురం ప్రధాన మార్గం అవుట చేత పలు జిల్లాలకు సంబంధించిన వాహనాలు సైతం రోడ్డు మళ్లించే కార్యక్రమం జరుగుతూ ఉన్నది.దీంతో ప్రజలు రకరకాల ఇబ్బందులకు గురై వ్యయ ప్రయాసల కోర్చి తమ గమ్య స్థానాలకు చేరేటువంటి పరిస్థితి దాపురించింది.ఈ పరిస్థితిని గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడి పాలకులు గుర్తించినామని చెబుతూనే అక్కడ నిర్మాణాలు చేపట్టకపోవడంతో పలు ఇబ్బందులకు కారణభూతంగా చిన్న దోర్నాల తీగలేరు వాగు పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకత ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు సుమారు రెండు రోజులపాటు పూర్తిగా రవాణా ఆగిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు కనుక పాలకులు ఈ విషయాన్ని గుర్తించి తక్షణమే బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని పాలకులను కోరుచున్నారు.

# ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉండి సాయం అందజేస్తుంది

### కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర విజయవాడలోముంపు ప్రాంతాలను పరిశీలించిన ఉగ్రన్న






కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 3

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉండి సాయం అందజేస్తుందని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కుఉగ్రనరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వరద ముంపు ప్రాంతం అయిన విజయవాడలోని 41వ డివిజన్ లో ముంపు ప్రాంతాలకు ఇన్చార్జ్ గా వేయడంతో ఆప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ముంపు ప్రాంతాల్లో నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో వారికి అందుతున్న సహాయాన్ని పరిశీలించారు. ఆహారం, నీటిని పంపిణీ చేయడం జరిగింది. బాధితుల నుంచి కష్టాలు, బాధలు తెలుసుకుని వీలైనంత త్వరలో ఆహారం, నీటితో పాటు వైద్యం ఇతర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బాధితులకు భరోసా ఇచ్చారు. నిత్యం ప్రజలకు తోడ్పాటు అందించేందుకు చంద్రబాబు అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించడమే కాకుండా స్వయంగా బోటులో ఆయన కూడా తిరిగి పరిష్కరిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇలాంటి సీఎం దొరకడం మన అదృష్టం అని అన్నారు. హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, ఎక్సయిస్ కమీషనర్, చీరాల ఎమ్మెల్యే యం యం కొండయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు కోటపాటి జనార్ధన్ , స్థానిక నాయకులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

# వ్యక్తిగత భద్రతే సామాజిక భద్రతకు నాంది

### సిఐ కె. వెంకటేశ్వరరావు




కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 3:

సమాజంలో వైయక్తిక భద్రత సామాజిక భద్రతకు నాంది పలుకుతుందని ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతపై పరిపూర్ణమైన దృష్టి సారించాలని దానివల్ల దొంగతనాలు భారి నుండి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని కందుకూరు సిఐ. కె. వెంకటేశ్వరరావు అన్నారు .సోమవారం సాయంత్రం ఆయన పాత్రికేయుల పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతూ ,సైబర్ నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించే విధానాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు తారస పడినప్పుడు వారి గురించి వెను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల పెనుముప్పుతప్పుతుందని సీఐ తెలిపారు. పట్టణంలో గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యపై కూడా శీఘ్రంగా దృష్టి సారిస్తామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు మోడీఫైడ్ సైలెన్సర్లను వినియోగించడం వల్ల ప్రజలకు ధ్వనులతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. రౌడీషీటర్లకు ప్రతి ఆదివారం కౌన్సిలింగ్ ఇస్తున్నామని వారి వైఖరిలో మార్పు రాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన చెప్పారు. కందుకూరు పట్టణంలో శాంతియుతమైన వాతావరణం కొరకు తమ వంతు కృషి చేస్తామని, దీనికి పట్టణ పౌరులు కూడా సహకరించాలన్నారు. దుకాణదారులు, స్థితి మంతులు కచ్చితంగా సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను అరికట్టే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం



పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 03 :

ఇటీవల సంభవించిన భారీ వర్షాలకు వరదకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటే వారిని కాపాడాల్సిన కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య దుయ్యబట్టారు. స్థానిక ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సాంకేతిక నిపుణులు వర్షాలపై గత నెల 28వ తేదీనే నివేదికలు ఇచ్చినప్పటికీ ప్రజల్ని అప్రమత్తం చేయటంలో మరియు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని దీనికి పూర్తిగా చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల సూచనలను ఉన్నప్పటికీ అధికారులను అప్రమత్తం చేయకుండా పూర్తిగా నష్టం జరిగిన తర్వాత జరిగిన నష్టాన్ని అధికారులపై నెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కరకట్ట మీద నివసిస్తున్న చంద్రబాబు నాయుడు తన ఇల్లు మునగకుండా బుడమేరు గేటు ఎత్తివేసే ఆదేశాలు ఇవ్వటంతో విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలకు వరద ముప్పు వచ్చిందని, వరద ముప్పు నష్టానికి చంద్రబాబు నాయుడు నిర్ణయాలే కారణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా పబ్లిసిటీ వ్యామోహంతో గోదావరి పుష్కరాల సమయంలో ప్రాణ నష్టం జరగడానికి ఆయనే కారణమయ్యారని తిరిగి ఇప్పుడు వాతావరణ శాఖ హెచ్చరించినా కానీ నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహరించట వల్లే ఇంత భారీ నష్టం జరిగిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా వారిని ఆదుకోవాలని ఆయన సూచించారు.

# కొమరోలు మండలంలో 15 వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభం

**లిటరసీ ట్రస్ట్ ఇండియా చెన్నై వారి సహకారంతో ,షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు.**

**వయోజనులందరినీ అక్షరాసులు చేయాలని లక్ష్యంతో కేంద్రాల ఏర్పాటు.**

**వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించిన కొమరోలు ఎంపీడీవో నరసయ్య పలువురు ప్రజాప్రతినిధులు.**

**కేంద్రాలకు పలకలు పాఠ్యపుస్తకాలు బోర్డులు తదితర సామాగ్రి సరఫరా -షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య**






కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3

లిటరసీ ట్రస్ట్ ఇండియా చెన్నై వారి సహకారంతో షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో కొమరోలు మండలంలో 15 వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశామని షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య తెలిపారు. పాఠశాలలకు వెళ్లలేని వయోజన అందరిని కూడా అక్షరాసులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో లిటరసీ ట్రస్ట్ ఇండియా చెన్నై వారు చర్యలు తీసుకున్నారన్నారు .దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న వయోజన కేంద్రాల్లో భాగంగా కొమరోలు మండలానికి 15 వయోజన విద్యా కేంద్రాలను మంజూరు చేశారు. మంగళవారం వయోజన విద్యా కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని చింతలపల్లి పంచాయతీలోని కసినేపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వయోజన విద్యా కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కొమరోలు మండల అభివృద్ధి అధికారి డి నరసయ్య ,చింతలపల్లి మాజీ సర్పంచ్ సారే జనార్దన్ నాయుడు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని వయోజన విద్య కేంద్రాన్ని ప్రారంభించారు .ఆ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వయోజనులందరిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వయోజన విద్య కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, అందువల్ల ఆయా గ్రామాలలోని వయోజనులందరూ సాయంత్రం వేళల్లో కేంద్రాలకు వెళ్లి విద్యనుభ్యసించాలని కోరారు . ఆ సందర్భంగా ముఖ్య అతిథులు ఎంపీడీవో నరసయ్య మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడు తదితరులు యోజన విద్యా కేంద్రాలకు వస్తు సామాగ్రిని పంపిణీ చేశారు. షాలోమ్ మినిస్ట్రీ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య మాట్లాడుతూ కొమరోలు మండలంలోని చింతల పల్లె లో రెండు, ఓబులాపురం ,మలికేపల్లి, కసినేపల్లి ,గోహారపల్లి, నల్లగుంట్ల, రెడ్డి చర్ల ,పాములు పల్లె, నరసింహుని పల్లె గ్రామాలలో ఒక్కటి చొప్పున వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేసామన్నారు. వయోజన విద్యా కేంద్రాలకు అవసరమైన పలకలు, ఒకటి రెండు మూడు వాచకములు ,నోటు పుస్తకాలు ,వినోద కథల పుస్తకాలు, జ్యోతి మార్గము పుస్తకాలు తదితర సామాగ్రిని సరఫరా చేశామన్నారు. వయోజన విద్యా కేంద్రాలకు వాలంటీర్లను నియమించామని కేంద్రాల పర్యవేక్షణకు సూపర్వైజర్లను కూడా నియమించామని ఆయన తెలిపారు .అందువల్ల వయోజనులందరూ వయోజన విద్యా కేంద్రాలకు వెళ్లి విద్యనిభ్యసించి లిటరసీ ట్రస్ట్ ఇండియా చెన్నై వారి ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో కసినేపల్లె గ్రామ పెద్దలు బిజ్జం నరసింహులు, ఆ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజ ,సహోపాధ్యాయులు రాంప్రసాద్, అంగన్వాడీ కార్యకర్త దీవెనమ్మ ,పిఓలు మరియదాసు, పాల్ రాజ్, రమేష్ ,శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం నుండి విజయవాడకు బయలుదేరిన మూడు టీంల్లు



కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3

విజయవాడలో భారీ ఎత్తున సంభవించిన వరదల కారణంగా కావలి మండల పరిషత్ కార్యాలయం నుండి వరద ప్రభావిత ప్రాంతాలకు శానిటరీ వర్కర్లను మరియు సిబ్బందిని అక్కడ పని చేయడానికి మూడు టీములుగా పంపిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం కావలి రూరల్ మండలం నుండి మూడు టీంలను వరద ప్రభావిత ప్రాంతాలలో పనిచేయడానికి శానిటరీ వర్కర్స్ ను మరియు ఎలక్ట్రికల్ వర్కర్స్ ను సిబ్బందిని పంపిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అవసరమైతే మరో రెండు మూడు టీములు సిద్ధంగా ఉన్నాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని కూడా పంపడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓపిఆర్డి ఎస్కే అబ్దుల్ సమద్, రుద్రకోట, రాజువారి చింతలపాలెం, లక్ష్మీపురం, పంచాయితీ కార్యదర్శులు మస్తాన్, సుమన్, ప్రసాద్ తుమ్మలపెంట 2 సచివాలయం కార్యదర్శి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్,మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించిన ఎస్.ఐ మాధవరావు



కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 3

గంజాయి,మద్యం తదితర మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఎస్.ఐ మాధవరావు అన్నారు.మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో గంజాయి,మద్యం,మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావొద్దని ..వాటికి ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.సైబర్ నేరాలు జరుగుతున్న తీరు వాటిని నివారించే జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అంతేకాకుండా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్.ఐ సూచించారు.ముఖ్యంగా గంజాయి,మద్యంలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జీతాలు పెంపుపై హర్షం వ్యక్తం చేసిన అర్చకులు



కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3

కావలి పట్టణంలోని పాత ఊరు శివాలయం నందు మంగళవారం కావలి డివిజన్ ఆది వైశ్య బ్రాహ్మణ అర్చకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం అర్చకుల జీతాలను ఐదు వేల నుండి పదివేల రూపాయలకి పెంపుదల చేయడం అలాగే ఎండోమెంట్ దేవాలయాల అర్చకుల. జీతములు10,000 నుండి 15 వేలకు పెంపుదల చేసిన సందర్భంగా వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆది శైవ బ్రాహ్మణ అర్చక సంఘం అధ్యక్షులు కొండ కావూరు శేషగిరిరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లూరు ఫణికుమార్ శర్మ, కోశాధికారి ముదివర్తి రవికాంత్ శర్మ, రాష్ట్ర నాయకులు నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి, శశిధర్ గురుకుల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పణతుల శివకుమార్ శర్మ హరిహరనాథ శర్మ మరియు కావాలి డివిజన్ ఆదిశైవ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వరదబాధితులకు ఆహారం ప్యాకెట్లు అందజేస్తున్న కోటపాటి జనార్ధన్

పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 3

విజయవాడలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీట మునిగిన వరద ప్రభావితమైన ప్రాంతాలలో సహాయక చర్యల్లో భాగంగా గొల్లపూడి సచివాలయం పరిధిలోని అధికారులతో సమన్వయం పరుచుకుని బాధితులకు ఆహారం సరఫరా చేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు.



## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బసిరెడ్డిపాలెంలో పౌష్టికాహార మసోత్సవాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సూపర్వైజర్ కామేశ్వరి**





గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03:

ఉలవపాడు ఐసీడీఎస్ పరిధిలోని గుడ్లూరు మండలం లోని గుడ్లూరు-2 సెక్టార్ లోని బసిరెడ్డిపాలెం సచివాలయంలో పౌష్టికాహార మాసోత్సవాలు కార్య క్రమము ఐసీడీఎస్ సూపర్వైజర్ కామేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం జరిగినది. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులు, భాలింతలకు, కిశోర బాలికలకు ఇతరులకు పౌష్టికాహారము గురించి తెలియజేశారు. గర్భవతులకు, బాలింతలకు కిశోరి బాలికలకు. రక్తహీనత గురించి క్లుప్తంగా తెలిపారు. అలానే వ్యక్తిగత పరిశుభ్రత, చిరుధాన్యాలు గురించి తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహర పదార్థలు గురించి సూపర్వైజర్ తెలిపారు. ఆకుకూరలు, పండ్లు, కాయకూరలు, పాలు, పాలపదార్థాలు, రాలు ఎక్కువగా, తీసు కొనవలెనన్నారు. సమాజములో పిల్లలు, పెద్దలు మంచిగా పౌష్టికాహరము తీసుకొని రక్తహీనత లోపము లేకుండా, పౌష్టికాహర లోపం లేకుండా వుండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 1నుండి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరిగినదని సూపరవైజర్ కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమములో మహిళా పోలీసు డీ.జయలక్ష్మి, కార్యకర్తలు ఐ. ఆరుణ, సీ.హెచ్.మీనా, ఏ.గీత, బీ.ఝాన్సీ, ఎస్.చిన్నమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరల, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**ఎం రమేష్ బాబు సిపిఐ కార్యదర్శి**

దర్శి: పెన్ పవర్ సెప్టెంబర్, 3

పెరిగిన నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఐదర్శి నియోజకవర్గ కార్యదర్శి మాడ పాకుల రమేష్ బాబు అన్నారు. మంగళవారం గుజ్జుల సరలాదేవి భవనంలో ఈనెల 1వ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని కోరుతూ గోడ ప్రతిమలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూదేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరచాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.రోజురోజుకు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య ప్రజలు ఏం తినేటట్టు కొనేట్టు లేవని వాపోయారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ సరిపడుతున్నారని, ఆయనవిమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిత్యవసర వస్తువుల




ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచాలని కోరారు లేదంటే సిపిఐపార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోదర్శి నియోజకవర్గ సిపిఐపార్టీ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కే హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్, కరుణానిధి, వెంకటేశ్వర్లు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కుమారుని ఆశీర్వదించిన సంతనూతలపాడు వైసీపీ సీనియర్ నాయకులు మద్దిపాడు మండలం





కొత్తపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 3

మద్దిపాడు మండలం కొత్తపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుతం ఎంపీటీసీ సభ్యులు మంద చిన్న సమాధానం జేష్ఠ పుత్రుడు మంద రాబర్ట్ అఖిల దంపతులకు ఇటీవల జరిగిన వివాహ సందర్భంగా నూతన వధూవరులు అయినటువంటి దంపతులను నేడు మంగళవారం వారి స్వగృహంలో ఆశీర్వదించిన సంతనూతలపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందం......చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాశం జిల్లా కాపు సంఘం నాయకులు రాంబ్రహ్మం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాగులుప్పలపాడు మండలం జేసిఎస్ కన్వీనర్ కుమ్మూరి సుధాకర్ రావు ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు సంతనూతలపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఆశావాహులు బత్తుల ప్రసన్నకుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ దుడ్డు వినోద్ కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు సోషల్ మీడియా కో కన్వీనర్ మరియు కాపు సంఘం యువ నాయకులు పాలడుగు సుబ్బనాయుడు తదితరులు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది అనంతరం వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొనటం జరిగింది.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపిన భారాలను తగ్గించాలి

పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3

భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్త ప్రజా ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పొన్నలూరు మండల కేంద్రంలో సిపిఐ నాయకులు ప్రజలను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వీటికి తోడు పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రెండింతలు పెంచిందని ఇవి సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి బతుకు భారంగా మారిందని అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు నిబంధనలు ఉన్న అమలు చేయటం లేదని అన్నారు. దేశంలో కొత్త రేషన్ కార్డులు కోసం 13 కోట్లకు పైగా ప్రజలు దరఖాస్తు చేసుకొని ఉన్నారని అన్నారు. ప్రపంచ ఆహార సూచికలో భారతదేశం 129 వ స్థానంలో ఉండటం సిగ్గుచేటని అన్నారు. మన రాష్ట్రంలో కొత్తగా అర్హులైన సామాజిక పెన్షన్ల కోసం సంవత్సర కాలం పైగా ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.అలాగే రాష్ట్రంలో, మన జిల్లాలో పేదల



భూములను, ప్రభుత్వ భూములను భూ బకాసురులు బలవంతంగా ఆక్రమించి నకిలీ స్టాంపులతో రిజిస్ట్రేషన్లు చేయించుకొని ఆన్లైన్ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అలాంటి వారి నుంచి నిజమైన లబ్ధిదారులకు వారికి హక్కులు కల్పించాలని వీరారెడ్డి కోరారు. ఈనెల ఆరవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి సమస్యలతో కూడినటువంటి అర్జీలను జిల్లా కలెక్టర్ గారికి అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాని అనంతర కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని వీరారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం శేషారెడ్డి, లాజరు, ఎన్ బాలకోటయ్య, సిహెచ్ అంకయ్య, సిహెచ్ మాలకొండయ్య, హసన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## నీటమునిగిన పొలాల పరిశీలన



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 03**

పొన్నూరు మండలంలోని నండూరు, చిన్న ఇటికంపాడు ,పెదపాలెం , వల్లభరావు పాలెం, కసుకర్రు, సీతారామపురం, ఉప్పరపాలెం , పెద్ద ఇటికంపాడు గ్రామాలలో పర్యటించారు. అకాల వర్షం కారణంగా దెబ్బతిన్నటువంటి పంట పొలాలను సందర్శించారు, రైతులతో మాట్లాడి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని రైతులకు తెలిపారు. తమ సమస్యల పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంటరీ విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, కూటమి ప్రభుత్వ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాపు నాయకులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 3**

జనసేన పార్టీ అధినేత ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాపునాడు సేవాసమితి కందుకూరు పట్టణ అధ్యక్షులు దారం రాఘవేంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోని పడమట బలిజిపాలెంలో భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఆనాల గోపి, దారం మహేష్, పంది కొండయ్య, డి సాయిరాం, సాకిరి సాయి చందు, దారం మహేంద్ర నాయుడు, మేకల నరసింహారావు, దారం శ్రీను, జనసేన పార్టీ నాయకులు సిగ తిరుపాలు, పంది వంశీ, ఆవుల రవి, సాయి పాల్గొన్నారు.

## ప్రమాద మృతునికి పిడికిటి సహాయం



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 3:**

సోమవారం రాత్రి కందుకూరు పట్టణం ఏకలవ్య నగర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇందూరి సాయి మృతదేహాన్ని సందర్శించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి ఆర్థిక సహాయం 15,000 రూపాయలు ఇచ్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు మానవతా దృక్పథంతో ఈ సహాయం చేయడాని పట్టణంలోని పలువురు ప్రశంసించారు.

## హెల్మెట్ ధరించండి- ప్రాణాలు కాపాడుకోండి

### పొదిలి ఎస్ ఐ వేమన

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 3:**

వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన చెప్పారు మంగళవారం సాయంత్రం స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో హెల్మెట్ ధారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వేమన మాట్లాడుతూ హెల్మెట్ ధారణ అన్ని విధాల శ్రేయస్కరమన్నారు వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనం నడపడం, అతివేగంతో వాహనంపై వెళ్లడం, వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించడం లాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన కోరారు వాహనదారులు ప్రయాణించేటప్పుడు తమపై కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారనే విషయాన్ని గుర్తుంచుకొని, రోడ్డు నియమ నిబంధనలను సక్రమంగా పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ ఐ వేమన సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వేమనతోపాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతంలో సహాయక చర్యలో పాల్గొన్న కోటపాటి







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 3**

విజయవాడ తో పాటు పరిసర గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు నీట మునిగిన వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కలసి పలు అంశాలపై చర్చించారు. జక్కంపూడి ప్రాంత కోఆర్డినేటర్ గా బాధితులకు ఆహార సరఫరా పై స్థానిక నాయకులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి కోటపాటి తీవ్రంగా కృషి చేస్తున్నారు. నీట మునిగిన వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా గొల్లపూడి సచివాలయం పరిధిలో అధికారులతో సమన్వయ పరుచుకుని బాధితులకు ఆహార సరఫరా పై సమీక్షించి అవసరమైన అన్ని ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పంపిణీ చేశారు.





## మొక్కలు జీవ కోటికి ప్రాణవాయువును అందిస్తాయి...

### ఏ.కే.యూ. వి.సి.ప్రొఫెసర్ మూర్తి.

### మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ హరిబాబు



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 3:**

మొక్కలు జీవ కోటికి ప్రాణ వాయువును అందిస్తాయని అందువల్ల చెట్లను పెంచడం ద్వారా ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక్క మొక్క అయినా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు.మంగళ వారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో యూనివర్శిటీ కళాశాల సమీపంలో ఏ.కే.యూ. ఎన్.ఎన్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, ఏ.కే.యూ.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ మొక్కలు మానవాళికి, జీవకోటికి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో కాపాడుతాయని, స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపట్టిందని, ఇదే కార్యక్రమాన్ని ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో కూడా నిరాటంకంగా చేపడుతూ ఉన్నామనీ,దీని ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, కాలుష్య నివారణ, ప్రాణ వాయువును అందించడం, సకాలంలో వర్షాలు కురిపించడం వంటి వాటిలో చెట్లు ప్రస్తుత కాలానికే కాకుండా, భావి తరాలకు కూడా ఎంతగానో ఉపయోగ పడతాయని యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తెలియజేశారు. యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీవనోపాదులకు ప్రయోజనాలను ఇస్తున్న మొక్కలను అన్ని ప్రాంతాల్లో నాటడం తోబాటు వాటిని బ్రతికించుకొని భవిష్యత్ తరాలలో జీవకోటికి ఉపయోగ పడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ శాస్త్ర మేధావులు సూచించిన ప్రకారం నేటి ఆధునిక కాలంలో సమాజాన్ని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకోసం ప్రతి ఒక్కరూ ఈచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం,మనం కార్యక్రమంలో భాగంగా ఏ.కే.యూ.నందు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపడుతున్నామని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి. డీన్ డాక్టర్ జి.సోమశేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, ఏ.సి.ఈ.డాక్టర్ బి.పద్మజతో బాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిమిడితిపాడులో పారిశుధ్య పనులు చేయించిన సర్పంచ్ హైమావతి





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03:**

తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు డ్రైనేజీ సమస్యతో నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఉండటం, కొన్నిచోట్ల నీరు నిల్వ ఉండి ధోమలకు ఆవాసాలుగా మారి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండటంతో స్థానిక సర్పంచ్ చిత్తారు హైమావతి ముందు జాగ్రత్తగా గ్రామంలో పారిశుధ్య పనులను మంగళవారం చేయించారు. వివరాలలోనికి వెళితే చెమిడితిపాడు గ్రామ పంచాయతీలో వర్షాలకు డ్రైనేజీలో పూడిక పెరిగి, చెత్తా చెదరం, పిచ్చి మొక్కలతో నిండి మురికి నీరు ముందుకు వెళ్లలేక పొంగి ప్రధాన రహదారులపై ప్రవహించి, అక్కడే నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీనిని గమనించిన స్థానిక సర్పంచ్ ముందు జాగ్రత్తగా ఎటువంటి అంటువ్యాధులు ప్రభలు కుండా కార్మికులతో డ్రైనేజీ కాలువల్లో ఉన్న పూడికను, వ్యర్థాలను తొలగించి, కాలువలో మరియు కాలువకు అటూఇటూ ఉన్న పిచ్చి మొక్కలను తీయించి వేసి గ్రామంలో పారిశుధ్య పనులు చేయించారు. పంచాయతీలోని గృహాల వారు చెత్త వ్యర్థాలను ఇంటి పరిసర ప్రాంతాల్లో వేయకుండా ఉండాలని, అదే విధంగా ఇంటిలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సర్పంచ్ హైమావతి ప్రజలకు తెలియజేశారు.

# ఆశా వర్కర్లకు జీతాలు పెంచాలి

### సిఐటియు డిమాండ్

**లింగ సముద్రం పెన్ పవర్, సెప్టెంబర్ 3:**

ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, లింగసముద్రం పీహెచ్సీ సెంటర్లో ఆశా వర్కర్స్ జీతాలు పెంచాలనిధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఫిబ్రవరి 9వ తేదీన ఆశా వర్కర్లు పరిష్కరిస్తానని గజిట్ నోట్లో పొందుపరిచింది. కానీ జీవోలు మాత్రం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిపై స్పందన లేదు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అనంతరం లింగసముద్రం పీహెచ్ సెంటర్లో ఉన్న సిహెచ్ఓ జి శ్రీనివాస్ రావు గారికి, మరియు ఆశ సోషల్ ఆఫీసర్ క్షత్రియ కుమారి గారికి వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, 10 లక్షల రూపాయలకు గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 కు పెంచి బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని,



ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ లీడర్ కాటా రవణమ్మ, జేవీ ప్రమేల, సిహెచ్ మణికుమారి, కె శ్రీలక్ష్మి, సుల్తాన్ బి, విజయలక్ష్మి, గీత, తదితరులు పాల్గొన్నారు.




# కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి సన్మానించిన మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3.**

కొమరోలు నూతన తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి ని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన కొమరోలు మండల టిడిపి నేతలు , కార్యకర్తలతో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ భాగ్యలక్ష్మిని అభినందించి సన్మానించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతుల ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కోరారు. మండలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి ఉన్నందువల్ల కొమరోలు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు సమగ్ర సమాచారాన్ని జిల్లా కలెక్టర్కు పంపించి కొమరోలు మండల రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలోని విఆర్ఓ లతోపాటు పలు శాఖల అధికారులతో సంప్రదించి రైతుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని తాసిల్దార్ భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండలంలోని పలువురు టిడిపి నేతలు ,తాటిచెర్ల పంచాయతీలోని టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ

ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ









**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 3:**

పిట్టలవానిపాలెం మండలం భవనం వారి పాలెం కోమలి గ్రామాలలో నీటిమొంపుకు గురైన వరి పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను గుర్తించాలని ఆదేశించారు వర్షాలు కారణంగా నేటి ముంపుకు గురైన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు తొలుత భవన్ వారి పాలెం శివారులోని వరి పొలాలను పరిశీలించారు అనంతరం కోమలి గ్రామంలో నీటిమొంపు గురైన వరి పొలాలను పరిశీలించి రైతుల గోడు విని చెల్లించి పోయారు గ్రామాల వారీగా నీటిమొంపు గురైన వరి పొలాలు రైతులు వివరాలను అధికారులు నమోదు చేయాలని ఆదేశించారు అనంతరం కోమలు తెలుగుదేశం పార్టీ నాయకులు కలకోట కిషోర్ రెడ్డి శ్యామల మోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు గ్రామంలోని రక్షిత మంచినీటి చెరువును పరిశీలించారు ఎంతోకాలంగా త్రాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని పాలకులు ప్రభుత్వాలు మారిన కోమలి గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కావడం లేదని ఎమ్మెల్యే వేగేసిన దృష్టికి తీసుకెళ్లారు తక్షణమే స్పందించిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో త్రాగునీటి చెరువును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి రక్షిత మంచినీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని కలకోట కిషోర్ రెడ్డికి స్థానిక నాయకులకు సూచించారు ఆయన వెంట మోదుగుల శంకర్ రెడ్డి భవనం బసిరెడ్డి అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలలో చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య






**చీరాల, సెప్టెంబర్ 03, పెన్ పవర్**

విజయవాడ లోని వరద ప్రభావిత ప్రాంతాలలో, ముఖ్యమంత్రి చంద్రబాబు పి లుపు మేరకు చేపట్టిన సహా యక చర్యలలో, చీరాల శాస నసభ్యులు మద్దులూరి మాల కొండయ్య(ఎం.ఎం.కొండయ్య) పాల్గొన్నారు.విజయవాడలోని భవానీపురం ముంపు ప్రాంతం లో పర్యటించి,సహాయక చర్య లు పర్యవేక్షిస్తున్నారు. అందరి కీ ఆహార పొట్లాలు, వాటర్ బా టిల్స్, ఇతర నిత్యావసరాలు అందాయో లేదో నని అడిగి తెలుసుకుంటున్నారు. సహా యక చర్యలలో చీరాల నియో జకవర్గ శాసనసభ్యులు మద్దు లూరి మాలకొండయ్య తో పాటు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా పవన్, కాశీనాథ్‌ల జన్మదిన వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్ చార్జి ఇమ్మడి కాశీ నాద్ ల పుట్టినరోజు వేడుకలు పొదిలి పట్టణంలో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి మండల జనసేన నాయకులు, స్థానిక వీరిశెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా వీరిశెట్టి జూనియర్ కళాశాల సమీపంలో భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు అలాగే అక్కడ ఏర్పాటు చేసిన బర్తడే కేక్ ను కాశీనాథ్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### మెడికల్ ఆఫీసర్ మారుతీరావు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03**

మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అందుబాటులో ఉండాలని, జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న యెడల పీ.హెచ్.సీ నకు సమాచారం వెంటనే ఇవ్వాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతీరావు సిబ్బందికి సూచించారు. స్థానిక మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తల సమావేశం ( ఆశా డే )









మంగళవారం వైద్యాధికారి డాక్టర్ పి.మారుతీరావు ఆధ్వర్యంలో జరిగినది. ఈ సంధర్భంగా డాక్టర్ మారుతీరావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమయినందున మండలంలోని అన్ని గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటి సర్వే చేసి, జ్వరాలు ఉన్న వారిని గుర్తించి వారికి ఇంటి దగ్గరనే మందులు ఇవ్వాలని సిబ్బందీని ఆదేశించారు. గ్రామాల్లో శానిటేషన్ గురించి సచివాలయం సహాయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు ప్రతీ సచివాలయం ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, ఆశా కార్యకర్తలు దగ్గర ఉంచుకోవాలని డాక్టర్ ఆదేశించారు.అనంతరం మిగిలిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు జరుగుచున్న విధానం గురించి రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి

**గిద్దలూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 3:**

ప్రకాశం జిల్లా గిద్దలూరు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని హైదరాబాదులోని రవీంద్రభారతిలో గత నెల 10వ తేదీ ఈ అవార్డ్ అందుకోవాల్సింది అని వార్య కారణాల వల్ల అందుకోలేక అభిలాష హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సరోజ సాగిపోగు చేతుల మీదుగా మహబూబ్ నగర్ లోని వారి ఆఫీసు నందు మంగళవారం ఉదయం అల్లూరి సీతారామరాజు అవార్డ్ అందుకున్నట్లు ఆర్ట్ ఆఫ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సామాజిక సేవ చేస్తున్నందుకు అనాధ శవాలకు అంత్యక్రియలు నిరుపేద పిల్లలకు పుస్తకాలు అవసరమైన వారికి ఉపయోగపడటం చెట్లు నాటించే కార్యక్రమంలో పాల్గొంటుండముతో అల్లూరి సీతారామరాజు పేరు మీద ఈ అవార్డ్ ఇచ్చారన్నారు అవార్డ్ అందజేసిన హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సరోజ సాగిపోగు కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు స్వాతంత్ర్య సమరయోధులు పేరుమీద అవార్డ్ అందుకోవడంతో చాలా ఆనందంగా ఉందన్నారు ఇలాంటి సమయంలో ఇంకా ఎక్కువ సంఘసేవ చేయాలనే తపన తో ముందు ముందు సమాజానికి ఎక్కువ సహాయ పడాలనె ఆలోచన పెరుగుతుందని అప్పుడే సమాజంలో మంచి చెడులను మానవాళి గుర్తు చేసుకుంటారన్నారని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.



## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెదగొల్లపాలెం రక్షిత మంచినీటి పథకం నిర్వాహకులు, పమిడి రవీంద్ర





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 3**

కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలోని రక్షిత మంచినీటి చెరువును నీటితో నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం రక్షిత మంచినీటి పథకం నిర్వాహకులు పమిడి రవీంద్ర తెలిపారు కర్లపాలెం మండలం పెద్ద గొల్లపాలెం గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం చెరువును నీటితో నింపే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఎకరాల విస్తీర్ణంలో కలిగిన ఈ చెరువును నీటితో నింపడంతో పాటు ఐదు గ్రామాలకు ప్రతిరోజు రక్షిత మంచినీటిని అందిస్తున్నామని తెలిపారు గత ప్రభుత్వంలో కనీసం మంచినీరు అందించేందుకు కూడా చర్యలు తీసుకోలేకపోవడం విచారకరమన్నారు ప్రస్తుతం బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు పెద్ద గొల్లపాలెం గ్రామంలోని రక్షిత మంచినీటి చెరువులో నీటిని నింపి ఐదు గ్రామాలకు ప్రతిరోజు రక్షిత మంచినీటిని అందిస్తున్నామని తెలిపారు ప్రతినిత్యం కర్లపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు నరేంద్ర వర్మ సారధ్యంలో బాపట్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పొదిలిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పొదిలి పట్టణంలో సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి స్థానిక ప్రముఖ మహిళా న్యాయవాది, జిల్లా జనసేన లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి ఇనగంటి శైలజ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ వేడుకలకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు అలాగే న్యాయవాది శైలజ ఏర్పాటుచేసిన పవన్ కళ్యాణ్ బర్తడే కేక్ ను ఇమ్మడి కాశీనాథ్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గిద్దలూరు అన్నక్యాంటిన్ కు రూ.30,000 /- విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి సిరిరెస్టారెంట్ ఓనర్ రవికుమార్ రెడ్డి' బాలిరెడ్డి 'సంపత్ గార్మెంట్స్ జిల్లెల సంపత్ కుమార్ రెడ్డిలు కలిసి అన్నా క్యాంటీన్లకు 30 వేల రూపాయల ను అంద జేశారు ఈసందర్భంగా ముత్తు ముల ఆశోక్ రెడ్డి విరాళం అందజేసిన దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో కమతం శ్రీను ఖాదర్ వలి పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరిన సూపర్వైజర్ ఎస్ కే అహ్మద్ బాషా




**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3**

కావలి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐ టి డి ఏ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన ఆదార్ సెంటర్ ను కావలి పట్టణం మరియు మండల పరిధిలోని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ నమోదు కేంద్రం సూపర్వైజర్ ఎస్ కే అహ్మద్ భాషా కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సెంటర్ నందు కొత్త ఆధార్,ఆధార్ లో మార్పులు, ఆదార్ బయోమెట్రిక్ అప్డేట్, ఆధార్ లో అడ్రస్ మార్చడం, వంటివి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణం మరియు మండల పరిధిలోని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ధర్నా

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గిద్దలూరు లోని అర్బన్ యూపీహెచ్ వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేసి డాక్టర్ షారిఫ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి విశ్రాంతిమ్మ, రాజమణి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కి కనీస వేతనం అమలు చేయాలని, పని భారం తగ్గించాలని,60 సంవత్సరాలు నిండిన ఆశాల రిటైర్మెంట్ జీవోలు విడుదలయ్యే వరకు రిటైర్మెంట్ ఆపాలని, ఆశా లకు రికార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సరోజ, కళ్యాణి,సైలజ అంజలి సీఐటీయూ నాయకులు బి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## మాధవమాలలో కొయ్య బొమ్మల బౌగోలిక గుర్తింపునకు అధ్యయన బృందం





**పెన్ పవర్ – ఏర్పేడు. సెప్టెంబరు,03**

మాధవమాల కొయ్య బొమ్మలు బౌగోలిక గుర్తుంపినకు అధ్యానసం చేయడానికి మండలంలోని మాధవమాల గ్రామంలోని బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థను జి ఐ అధికారులు శుభజిత్ సాహా, శ్రీవస్తవా లు సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాధవమాల గ్రామంలో కళాకారులు తయారు చేస్తున్న కొయ్య బొమ్మలను దేశవ్యాప్తముగా గుర్తింపు పొందడానికి అలాగే కళాకారులు వారు చేసిన బొమ్మలను మార్కెట్ దరకంటే ఎక్కువుగా అమ్ముకునటకు జి ఐ దోహదపడుతుందని, అలాగే టూరిజం కూడా మెరుగుపడుతుందని దాని ద్వారా అనేక మంది యత్రికులు, టూరిస్టులు వంటి వారు నేరుగా వచ్చి కొయ్య బొమ్మలు కొనడానికి దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటివరకు బౌగోలిక గుర్తింపు కలిగినవి ఇప్పటి వరకు 18 మాత్రమే ఉన్నాయని ఇప్పుడు మాధవమాలను జి ఐ గా గుర్తించల్ని ప్రతిపాదనలు చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందని వారు తెలిపారు. ఇక్కడ పరిస్థితులు క్షుణ్ణంగా విచారించి జి ఐ కి సిపారుసు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. జి ఐ గుర్తింపు ద్వారా కళాకారుడు నేరుగా కొయ్య బొమ్మలు అమ్ముకోవచన్ని దాని ద్వారా ఆర్థికంగా ఎదగావచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థ ప్రమోటర్ కృష్ణ మూర్తి, సంస్థ అధ్యక్షులు లోకనాదం ఆచారి, కార్యదర్శి రాజాచ్చరి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


## పొదిలి ఎస్ ఐ ను కలసిన మల్లికార్జున



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను మంగళవారం నాడు మండల తెలుగుదేశం ఎస్సీ విభాగపు నాయకులు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో మల్లికార్జున తో పాటు మాజీ ఎంపీటీసీ నరసింహారావు కూడా ఉన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో ఘనంగా జనసేన అధినేత పుట్టిన రోజు వేడుకలు



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 3**

జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పుట్టిన రోజు వేడుకలను కొనకనమిట్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జనసేన,టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో జై జనసేన,జై పవన్ కళ్యాణ్ ,హ్యాపీ బర్త్ డే జనసేనాని,జై కాశీనాథ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని కేక్ కట్ చేసి గ్రామస్థులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,టీడీపీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోహాను కుటుంబానికి అండగా ఉంటాం

### తేళ్ల మనోజ్ కుమార్

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

అమ్మనబ్రోలుగ్రామం ఎస్సీ కాలనీకి చెందిన కాటూరి యోహాను పూరిల్లు షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న నాగులప్పలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వంట సామాన్లు, బట్టలతో సహా ఇంటిలో ఉన్న 50000 వేల రూపాయలు పూర్తిగా కాలిపోయాయని బోరున విలపిస్తున్న కాటూరి యోహాను కుటుంబానికి తేళ్ల మనోజ్ కుమార్ ధైర్యం చెప్పి నిత్యవసరాల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేశారు.. మండల తాహసిల్దార్ తో మాట్లాడి ప్రభుత్వం నుంచి ఆర్థికసహకారం అందించటానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట జనసేన పార్టీ మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు ఉన్నారు.



# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి జీతాలు పెంచాలి

### సిఐటియు డిమాండ్ -ధర్నా చేసిన ఆశా వర్కర్లు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03**

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని, వెంటనే వారికి జీతాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, మండల కేంద్రమైన గుడ్లూరులో ఆశావర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశావర్కర్లకు అనేక హామీలు ఇచ్చి, జీవోలు ఇవ్వకుండా, గెజిట్లో పొందుపరచడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశా వర్కర్లతో కలసి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగినదన్నారు. అయినా కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారి వేతనాలు పెంచాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల మీద పని భారం ఎక్కువైందని, వారికిచ్చే జీవితంలోనే, సర్వే రిజిస్టర్లు కొనుగోలు చేయాలని, గర్భిణీ స్త్రీ కాన్పు అయ్యిందాకా ఆమె వెంటే ఉండాలని, ఏ ఆసుపత్రికి వెళితే ఆ ఆసుపత్రికి వెళ్లి ఆమెకు రక్షణగా ఉండి ఎన్ని



రోజులైనా సొంత డబ్బులు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆశ మెడ మీద కత్తి పెట్టి ప్రభుత్వం, గర్భిణీ స్త్రీ కి ఏమైనా అయితే మీదే బాధ్యత అని ఒత్తిడి చేయడం వల్ల, వీరు భయాందోళనలతో ఉన్నారని వెంకటేశ్వర్లు అన్నారు. వెంటనే వీళ్ళ సమస్యలు పరిష్కారం చేయాలని




ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతీరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ పత్రంలో ఆశా వర్కర్లకు జీతాలు పెంచాలని, ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని, వయసు 62 కు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ పి.లక్ష్మి కుమారి, ఎన్.శేషమ్మ, ఝాన్సీరాణి, రాధా , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సుపరిపాలన

### నియోజకవర్గ అభివృద్ధికీ కేంద్రం సహకారం ఉంటుంది -కోలా ఆనంద్, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్







**పెన్ పవరద – శ్రీ కాళహస్తి. సెప్టెంబరు 03**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మంగళవారం స్థానిక పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు గడవకముందే శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవినీతి, అక్రమాలు, ల్యాండ్, మైన్స్ దోపిడీలకు అడ్డుకట్ట వేస్తూ అవినీతి మచ్చలేని అభివృద్ధి కరమైనా ప్రజాపాలన అందిస్తున్నారని తెలియజేశారు. అందుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారి ఆలయంలో గత పాలకుల తీరుతో అస్తవ్యస్తమైన ఆలయాన్ని సూక్ష్మంగా ప్రక్షాళన చేయడం, భూదందాలు, ఇసుక దోపిడీలను పూర్తిగా అరికట్టడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. గత పాలకుల దోపిడీలకు గురైన వైసీపీ బాధితులకు న్యాయం చేయడంలో భరోసా ఇచ్చి వారికి బాసటగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడుతున్నారని కోలా ఆనంద్ అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తిని అన్ని విధాలుగా అభివృద్ధికీ ఎన్డీయే నేతలుగా సుధీర్ రెడ్డి, నేను ( కోలా ఆనంద్ ) ఎనలేని కృషి చేస్తున్నామని అందులో భాగంగా పట్టణ దాహార్తి తీర్చడానికి పట్టణ అమృత పథకం ద్వారా 24 కోట్లు రూపాయలతో టెండర్లు పిలిచారన్నారు. అలాగే 115 కోట్లు రూపాయలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు టూరిజం డెవలప్మెంట్ కోసం కేంద్ర మంత్రితో కలసి మంజూరు చేయించిన ఘనత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కే దక్కుందని కోలా ఆనంద్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ పాలనలో నియోజకవర్గంలో ఒక కుటుంబ పాలనలో సాగడం ద్వారా భూదందాలు, ఇసుక దోపిడీలు చేసి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని కోలా ఆనంద్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నేడు డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కోలా ఆనంద్ ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, "మీడియా ప్రతినిధులు" ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కీ శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం సహకరించాలని కోలా ఆనంద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఓబీసీమోర్చ రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జీవి అమర్నాథ్, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, కందాటి మునిరాజ, ముప్పల కుమార్ నాయుడు, మన్నసముద్రం చెంగల్రాయులు రెడ్డి, భరత్ కుమార్ నాయుడు, చొక్కని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సూర బిందు కుమార్, కృష్ణా రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, సింగమాల కుమార్, టి. చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంబాలపాడు గ్రామంలో ఘనంగా పవన్, కాశీనాథ్ జన్మదిన వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 3**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్ చార్జీ ఇమ్మడి కాశీనాథ్ ల పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి జనసేన పార్టీ యువ నాయకుడు జి భార్గవ నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు జరిపి, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడంతోపాటు రాష్ట్రాన్ని గ్రీన్ మరియు క్లీన్ గా తీర్చి తీద్దాలని కోరారు అలాగే ఈ వేడుకలకు మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం చేస్తున్న కృషిని వివరించారు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం అందరూ గట్టి కృషి చేయాలని విజయలక్ష్మి కోరారు అనంతరం ఇమ్మడి కాశీనాథ్, విజయలక్ష్మిలు గ్రామంలో మొక్కలు నాటి, గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు అనంతరం ముఖ్య అతిథి ఇమ్మడి కాశీ నాథ్ శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరిశెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ శ్రీనివాసరావు, దేశం నాయకులు రవికుమార్, జే నరసింహారావు, సిహెచ్ పాపయ్య, కే విజయభాస్కర్ రెడ్డి, గురవయ్యతోపాటు తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో సీ.ఐ, ఎస్.ఐ మరియు ఉపాధ్యాయులు

**దర్శి,పెన్ పవర్ సెప్టెంబర్ 3**

దరిశి లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కుస్తీ పోటీల లో ప్రతిభ చూపారు. రేణిగుంట , తిరుపతి లో జరిగిన 4 వ అంతరాష్ట్ర కుస్తీ పోటీలలో గెలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు సమానంగా ఆటల పట్ల శ్రద్ధ చూపాలనీ, శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జి.యం అంజయ్య తెలిపారు.. ఈ సందర్భంగా విజేతల తల్లి దండ్రులను సత్కరించారు. ప్రతిభ చూపిన కె.జయ సాయి హర్ష వర్ధన్ రెడ్డి, పి. రాజేంద్ర సాయి, యస్. హేమంత్ లను ఆర్.ఐ అనిల్ , ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ , కో ఆర్డినేటర్ వీరాంజనేయులు , వైస్ ప్రిన్సిపాల్ ఖాదర్ భాష గారు, డీన్ రామచంద్ర , ప్రైమరీ ఇంచార్జి ప్రభావతి , ప్రీ ప్రైమరీ ఇంచార్జి షహనాజ్ , ఉపాధ్యాయులు అభినందించారు.




## తుఫాను శరణార్థులకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేసిన కాకొల్లు, దారపనేని




**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 3**

విజయవాడ నగరాన్ని అతలాకుచలం చేసిన తుఫాను ప్రభావంతో ఎందరో శరణార్థులు ఆహారానికి నోచుకోని తరుణంలో మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మూడవ రోజు అయినా మంగళవారం కూడా శరణార్థులకు డిజిపి ద్వారకా తిరుమలరావు, డి పి టి యు దానం, ఆర్టీసీ రమేష్ ఆదేశాలతో భోజనం ప్యాకెట్లు కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడ ను ముంచెత్తిన తుఫాను ప్రభావంతో ఎంతోమంది శరణార్థులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసే కార్యక్రమం ద్వారా తమ వంతు ఔన్నత్యాన్ని చాటుకున్నామని వారు తెలిపారు. మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్ర శేఖర్, చెరుకూరి శీను, డాక్టర్ వీరేంద్ర చౌదరి, యలమంచిలి నాని, దుగ్గినేని వెంకట్ భోజనం ప్యాకెట్ల పంపిణీలో పాల్గొన్నారు.

## సింగిల్ విండో విధానం గణేష్ ఉత్సవాలకు అనుమతి

**ఒంగోలు**

**పెన్ పవర్ సెప్టెంబర్ 3**




సింగిల్ విండో సిస్టం ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలు 799 5095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా "హాయ్ అని సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం కోసం అనుసరించ వలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుందని ఆయన అన్నారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ,విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ( ఎన్.ఓ .సి ) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా ప్రజలకు వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని జిల్లా ఎస్పీ తెలియజేసారు.

## వివిధ పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐలుగా పనిచేస్తున్న వారికి ఎస్సైలుగా పదోన్నతి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3**

కావలి పట్టణంలో వివిధ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐలు గా పనిచేస్తున్న వారు ఎస్సైలుగా పదోన్నతి పొందారు. ఎన్నో సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో ప్రజలతో సత్సంబంధాలు పెంచుకొని స్టేషన్ కి వచ్చిన వారితో మానవత్వం కలిగి మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు మరియు విధి నిర్వహణలో, తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి ఉన్నత అధికారుల ప్రశంసలు పొందారు. కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేయుచున్న జానకిరామ్ రెడ్డి,కావలి డిఎస్పీ ఆఫీస్ లో పనిచేస్తున్న మనోహర్ రెడ్డి, గౌస్ బాషా, తిరుమలరెడ్డి, శ్రీనివాసరావు, అలాగే కలిగిరి సర్కిల్ లో పనిచేస్తున్న శ్రీనివాసులకి పదోన్నతి లభించినది. వీరు ప్రస్తుతం విఆర్ లో ఉన్నారు.

# కృష్ణానది వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్











**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 3**

జలదిగ్బంధంలో చిక్కుకుపోయిన లంక గ్రామాలలోని ప్రజలకు కొల్లూరు లాక్ ల వద్ద నుంచి 40 బోట్ల ద్వారా భోజనం, తాగునీరు, ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న ప్రక్రియను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాలకు వెళ్తున్న ఆహార పదార్థాల వివరాలను ప్రజాప్రతినిధులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద పరిస్థితిపై అన్ని శాఖల అధికారులతో స్థానిక ఎండిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కరకట్ట బలహీనపడిన ప్రాంతాలను పరిశీలించి కరకట్ట బలోపేతం చేయాలని మంత్రి రవికుమార్ తెలిపారు. నాణ్యమైన మంచి భోజనం నిర్వాసితులకు అందించాలని అధికారులకు సూచించారు. నాలుగు రోజులుగా అధికారులు పగలు, రాత్రి శ్రమించడం, ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా సమర్థంగా సహాయక చర్యలు చేపట్టారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. కరకట్ట తెగకుండా బలోపేతం చేయడం అభినందనీయమన్నారు. రహదారిపై పడిన గండ్లు పూడ్చాలన్నారు. లంక గ్రామాలలో విద్యుత్ పునరుద్ధరణకు సిపిడిసిఎల్, ఎస్పీడీసీఎల్ నుంచి 1000 మంది లైన్మెన్లను పంపుతామన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల కొరకు 1000 సోలార్ ల్యాంప్ లు ఇస్తామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయన్నారు. బోట్లు ప్రయాణిస్తున్నందున విద్యుత్ నిలిపివేసి జనరేటర్ల ద్వారా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. బోట్లలో వెళ్లే వారికి తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే కొరకు ప్రకాశం జిల్లా నుంచి అధికారులను పంపుతామన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ జీవ జీవాల నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రమాదం పొంచి ఉందని గుర్తించి అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో 48 గంటలపాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటివరకు అధికారుల టీం వర్క్ చాలా బాగుందని, ఎంతో బాధ్యతతో పనిచేశారని మంత్రి అభినందించారు. ముఖ్యంగా లంక గ్రామాలలోని ప్రజలకు తాగునీరు, వైద్యం, భోజనం సకాలంలో అందించాలన్నారు. అనారోగ్యానికి గురికాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేదంగా చేపట్టాలన్నారు. 24 వేల మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం అందించడం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. ఇతర జిల్లాల నుంచి అవసరమైన అధికారులను నియమిస్తామన్నారు. ఇప్పటికే నలుగురు ఉప కలెక్టర్లను నియమించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా రెవెన్యూ, పోలీసులు 24 గంటల పాటు పనిచేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. మరో రెండు రోజులు అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా కరకట్టకు అనధికారికంగా 65 పైపులైన్లు కొందరు వేయడంతో ఆ ప్రాంతంలో కరకట్ట బలహీన పడిందన్నారు వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది వరద ఉధృతి 8.64 లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో ప్రమాదం కొంతమేరకు తగ్గినట్లేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద తగ్గిన తర్వాత లంక గ్రామాలలో పేర్కొన్న బురద, చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించడానికి యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. చరిత్రలో ఎన్నడు లేనంతగా కృష్ణానది వరద ప్రవాహం 11.50 లక్షల క్యూసెక్కులకు చేరడంతో 24 హ్యాబిటేషన్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. అందులో 24 వేలమంది లంక గ్రామాలలోనే ఉండిపోయారని తెలిపారు. ఆ గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా జనరేటర్లు ఏర్పాటు చేసి 750 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. వారికి ఆహార పదార్థాలు అందించడానికి 40 మర బోట్లు నడుపుతున్నామని, 200 లైఫ్ జాకెట్లు కొనుగోలు చేసే సిద్ధంగా ఉంచామన్నారు. 65 మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. కరకట్టలు నాలుగు చోట్ల బలహీనపడి లీక్ అవుతున్నప్పటికీ అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో యుద్ధ ప్రాతిపదికన నివారించగలిగామన్నారు. నూతన జిల్లాలో అధికారులు తక్కువమంది ఉన్నప్పటికీ ఉన్న మానవ వనరులతోనే రిస్క్యూ చేసి విపత్తు నుంచి బయటపడ్డామన్నారు. అయినప్పటికీ కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో బలోపేతం చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సైనికులు మాదిరిగా నిరంతరం ఆ ప్రాంతంలో కాపలా కాయాలన్నారు. ముఖ్యంగా జల వనరుల శాఖ, పంట కాలువల ఇంజనీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం సమర్థంగా పని చేసిందని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకి మూడు పర్యాయాలు బాపట్ల జిల్లా పరిస్థితులపై ఫోన్ లో మాట్లాడుతున్నారని చెప్పారు. అధికారుల పనితీరుపై సీఎం ప్రశంసించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ కూడా ఫోన్లో మాట్లాడి అధికారుల పనితీరును అభినందించారన్నారు.లంక గ్రామాలలోని ప్రజలకు పంపిణీ చేసే భోజనం నాణ్యతలో రాజీ పడరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీట మునిగిన గృహాలు, జలవిగ్బంధంలో చిక్కుకున్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఒక కుటుంబానికి 25 కేజీల బియ్యం, నూనె ఒక లెటర్ ప్యాకెట్, కందిపప్పు ఒక కిలో, పంచదార ఒక కిలో, బంగాళదుంపలు ఒక కిలో, ఉల్లిపాయలు ఒక కిలో, చేనేతలు మత్స్యకారులు ఉంటే ఆ కుటుంబాలకు 50 కిలోల బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. లంక గ్రామాలలో 8,600 కుటుంబాలు ఉన్నాయని ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. ప్రస్తుతం 9 వేల కుటుంబాలకు సరిపడా సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకల్లా 56 వేల లీటర్లను లంక గ్రామాలకు అందించామన్నారు. 24 వైద్య శిబిరాలు లంక గ్రామాలలో కొనసాగుతున్నాయన్నారు. లంక గ్రామాలలోని పశువుల కొరకు ఇప్పటికే 95 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందించామని, అదనంగా 400 మెట్రిక్ టన్నులు పశుగ్రాసం తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరంతరం పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి పరిస్థితులలో డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి లంక గ్రామంలో, గృహంలో పేర్కొన్న బురద తొలగించడానికి పంచాయతీ శాఖ అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహాలు, ప్రభుత్వ సంక్షేమ భవనాలు, వ్యవసాయ, ఉద్యాన పంటలు, రోడ్లు, బోట్ల నష్టం అంచనాల సర్వే పక్కాగా చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. లంక గ్రామాలలోని ప్రజల సహాయ చర్యల కొరకు అధికారులు ఛాలెంజ్ గా పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నిత్యవసర సరుకులు, వైద్యం సకాలంలో అందించేలా చూడాలన్నారు. ఇప్పటివరకు అధికారులు ఎంతో బాగా పనిచేశారని ప్రశంసించారు. సహాయక చర్యలపై పర్యవేక్షణ, చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే విపత్తు నుంచి పూర్తిగా బయటపడతామని తెలిపారు. వరద తగ్గిన తర్వాత సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధం కావాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. గతంలోకంటే వరద చాలా అధికంగా రావడంతో లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. వరద తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తులో అధికారులు అవిశ్రాంతంగా పనిచేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. ప్రజలకు సహాయం అందించడంలో అధికారులు వెనుకాడరాదన్నారు. అధికారికంగా ప్రకటించే వరకు లంక గ్రామాలలోని ప్రజలు ఎలాంటి రాకపోకలు సాగించరాదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సమర్థంగా పనిచేస్తుందన్నారు. పోలీసులు నిరంతరాయంగా గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. అధికారికంగా ప్రకటన విడుదల చేసే వరకు ప్రజలు అటు ఇటు తిరగటానికి వీలులేదని పోలీసులకు ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు ఉన్నారు.

## వర్మ ఆలోచన తో ముందుకు సాగుతున్న కోమలి కిషోర్ రెడ్డి



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 3**

కోమలి గ్రామంలో సుమారు8 ఎకరాల త్రాగునీటి చెరువు ఉంది.అది పూర్తిగా పూడిక తీయకపోవటం తో చెరువు మొత్తం తూటి కాదా, గుర్రెపు డెక్క తో నిండిపోయింది. ఈ చెరువు నింపడానికి గతంలో ఎన్ని లక్షలు వెచ్చించిన నిండని పరిస్థితి నెలకొంది. కానీ ఇప్పుడు కురిసిన వర్షాలకు చెరువు నిండి నిండు కండల మారింది. ప్రస్తుతం నీటిని జాగ్రత్తగా వాడి రాబోవు రోజుల్లో మరమ్మత్తులు చేస్తే నీటి కష్టాలు నుండి విముక్తి లభిస్తుంది అని వర్మ గ్రామస్తులతో, కిషోర్ రెడ్డి తో అన్నారు. గ్రామంలో అందరూ ఒక మాట మీద నిలబడి అబివృద్ధికి బాటలు వేసుకోవాలి అని సూచించారు.

## అంధుల ఆశ్రమంలో జనసైని కుల అన్నదానం



**నాగులుప్పలపాడు(చీరాల), సెప్టెంబర్ 03,పెన్ పవర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవ వేడుకలలోభాగంగా, బి.నిడమానూరు గ్రామ జనసే న నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఒంగోలు రావి ఆంజనేయులు స్ట్రీట్ లోని, "గుడ్ న్యూస్ మినిస్టరీస్" అం ధుల ఆశ్రమంలో విద్యార్థినీ, విద్యార్థులకు అన్నదానం చేశా రు. కార్యక్రమంలో జనసేన నా యకులు ఊదరగుడి వెంకట సుబ్బారావు, మద్రిరవి, నన్నం రవితేజ, నూకతోటి సాయి కుమార్, ఇస్తర్ల కరీం భాషా, యాదాల దుర్గా పవన్, మండ ల ఉపాధ్యక్షులు ఊదరగుడి స్టాలిన్ బాబు, బొలిమేర సుధా కర్, సోషల్ వర్కర్ స్వర్ణ మో హన్ రావు, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

## పోట్లూరు పాఠశాలాల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన జనసేన నాయకులు





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 03**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని మండలంలోని పోట్లూరు గ్రామంలో స్థానిక జనసేన నాయకులు ఆత్మకూరు సుధాకర్ సౌజన్యంతో మండల ప్రాథమిక పాఠశాల మరియు ఎస్టీ కాలని పాఠశాలల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలలో భాగంగా ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని నిన్నటి రోజున స్కూలు శెలవు ఉండటం తో స్థానిక ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ తో పాటు స్వీట్స్ చాక్లెట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. నేటి బాలలే రేపటి ఉన్నతమైన విలువలు కలిగిన పౌరులుగా ఎదిగే విధంగా విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్ గారి తాపత్రయం కూడా ఉత్తమ సమ సమాజ స్థాపన లక్ష్యం. అలాంటి మంచి వ్యక్తి నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని బాల వాక్కులే బ్రహ్మ వాక్కులు గా ఉండటం కోసం విద్యార్థులతో పవన్ కల్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పించడం జరిగిందన్నారు. ఈవిధంగా సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు గుడ్లూరు మండల జనసేన పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాకమిటీ చైర్మన్ కొండరాజు పార్వతి, గ్రామ పెద్దలు సాంబశివరాజు, మండల జనసేన నాయకులు అన్నంగి చలపతి, అనిమిశెట్టి మాధవరావు, భైరవరపు రాజశేఖర్, కుంచాల అంకమరావు, గౌడపేరు శివాజీ, ఆలూరి హిమసాగర్, మద్దెల రమేష్, మద్దెల సాయి, మేకపోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మునగాకుతో పౌష్టిక ఆహార లోపాన్ని అధిగ మించవచ్చు

### సామాజిక వేత్తయం -మాలకొండా రెడ్డి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 3**

కష్ట జీవులు,నిరుపేదలు మునగాకును భుజించడం ద్వారా పౌష్టిక ఆహారలోపాన్ని అధిగమించి ఆరోగ్యముగా జీవిస్తారని ప్రముఖ సామాజిక వేత్త యం. మాలకొండా రెడ్డి తెలిపారు.ముసునూరు కొత్త గిరిజన కాలనీ లో గిరిజనలకు మునగాకు విశిష్టత పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాలకొండా రెడ్డి మాట్లాడుతూ మునగాకును ఆహారములో అధికముగా తీసుకోవడం ద్వారా మధుమేహం,కీళ్ల నొప్పులు, గుండె ఆరోగ్యము,రక్త పోటు, కాలెయం దెబ్బ తినడం, కడుపు పుతాలు,కేన్సర్ అతిసారం వంటి రోగాలను నీయంత్రించవచ్చు అని తెలిపారు.మునగాకు లో విటమిన్ లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి అని తెలిపారు.పేద ప్రజలు,కష్ట జీవులు ఈ ఔషధ గుణాలు కలిగిన మునగాకును ఆహారము లో అధికముగా తీసుకోవడం ద్వారా పౌష్టిక ఆహారలోపాన్ని అధిగమించి ఆరోగ్యముగా జీవిస్తారని తెలిపారు. మునగకాయలు మునగాకును ఎక్కువగా ఉపయోగించుకోవాలని కోరారు. ఉచితము గా మునగ కాయలును పంపిణీ చేశారు. ఈ కార్య క్రమము లో గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## గిద్దలూరు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కు లక్ష రూపాయల విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం గిద్దలూరు నియోజకవర్గ ఆరు మండలాల ప్రైవేట్ పాఠశాలల నుండి విరాళాలు సేకరించి ప్రకాశం జిల్లా విద్యాశాఖాదికారి డి.సుబద్రా దేవీకి లక్షరూపాయలు అందించేశారు ఈ సంధర్భంగా జిల్లా విద్యాశాఖాదికారి మాట్లాడుతూ విరాళాలు అందించిన ప్రతీ ఒక్క ప్రైవేట్ స్కూలు మేనేజిమెంట్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ అపుస్మా పాఠశాలల తరపున పి.సుధీర్ కుమార్ రెడ్డి, జెడ్.చంద్రశేఖర్, కె గణేష్ యాదవ్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, పి.మణిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశమైన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మంగళవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని సెరికల్చర్, హార్టీకల్చర్, అగ్రికల్చర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నమోదైన వర్షపాతం, వర్షాలు, వరదల ఉధృతి వలన నష్టపోయిన పంటల వివరాలు సేకరించి, రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఉద్యానవన పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పిచాలని, రైతాంగానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను క్షేత్రస్థాయిలో తెలియచేయాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్న ఎన్డీయే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ ఏ బాలాజీ నాయక్, సిరికల్చర్ టీపీవో పాండురంగారెడ్డి, హార్టికల్చర్ హెచ్.ఓ లు శ్వేతా, విష్ణు ప్రియ, రెవిన్యూ ఏ ఎస్ ఓ మున్వర్ తదితరులు పాల్గోన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వినాయక మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన**




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 03**

వినాయక పండుగ సందర్భంగా మండలంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు అటువంటి మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన చెప్పారు మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, ఎటువంటి అల్లర్లు జరగకుండా జరుపుకోవాలని ఎస్ ఐ వేమన సూచించారు గ్రామాల్లో వినాయక చవితి పండుగ జరిపేందుకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు అందుకు అవసరమైన జాగ్రత్తలను కూడా తీసుకోవాలన్నారు రాగద్వేషాలకు అతీతంగా, ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకోవాలని ఎస్ ఐ వేమన సూచించారు అలాకాకుండా వినాయక చవితి పండుగ సందర్భంగా ఎటువంటి గొడవలకు అల్లర్లకు పాల్పడిన, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వేమన హెచ్చరించారు

# వైసీపీ కార్యకర్త బైరెడ్డి శంకర్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన దద్దాల, వైసీపీ నాయకులు



**పెన్ పవర్ పామూరు, సెప్టెంబర్ 03**

వైసిపి కార్యకర్త బైరెడ్డి శంకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి 50,000 ఆర్థిక సాయం చేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండలంలోని వగ్గంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త బైరెడ్డి శంకర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, కల్లూరు రామ్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, గట్ల విజయభాస్కర్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ. 50000/- ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ అన్ని విధాలు అండగా ఉంటుందని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, శ్రీరామ్ శ్రీను,జొన్నలగడ్డ ప్రహ్లాద,వెంకట నారాయణ, గంధం భాస్కర్, గుమ్మల్ల వెంకటేశ్వర్లు, మడతల చిరంజీవి, తెలీకుట్ల శ్రీను, ఎలిహేజర్,నాయబ్ రసూల్ (బడే )డబ్బుకొట్టు వెంకటేష్, జయరావు,స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాన అవగాహన కార్యక్రమం

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

39వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఒంగోలులోని పాపా కాలని అర్బన్ హెల్త్ సెంటర్ లో డాక్టర్ జి రంగకుమార్ ఆధ్వర్యంలో, డాక్టర్ డి.నళిని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ అంధత్వ నివారణ సంఘం ప్రకాశం జిల్లా వారి అధ్యక్షతన ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు,ఇతర వైద్య సిబ్బందికి, స్థానికులకు నేత్రదానం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా.డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజరు డాక్టర్ డి నళిని మాట్లాడుతూ నేత్రదానం యొక్క విశిష్టతను నేత్రదానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఇండియాలో సంవత్సరానికి సుమారు1,20,000 కార్నియాలు అవసరమైతే కేవలం 22,000 కార్నియాలు మాత్రమే సేకరించగలుగుతున్నాం. కాబట్టి ప్రజలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నేత్రదానం పట్ల అవగాహన ఏర్పరిస్తే నేత్రదానము చేసే వారి సంఖ్య క్రమంగా పెరిగి నల్ల గుడ్డు వల్ల కలిగే అందత్వము నివారించ నివారించగలమని చెప్పారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ రంగ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం లు ప్రజలలో ఎక్కువ మమేకమవుతుంటారు కాబట్టి వారు ఈ నేత్రదానం పట్ల అవగాహన ఏర్పరచుకొని ప్రజలను నేత్రదానానికి విస్తృత ప్రచారం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్లు ఎం శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ రవూఫ్ ,ఎన్ వెంకటేశ్వర్లు అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తాం

**విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి**

**క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ బాధితులకు సాయం అందేలా చర్యలు: ప్రత్తిపాటి**







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 03**

బుడమేరు ముంపుతో వరదల్లో చిక్కుకున్న విజయవాడ నగరంలో చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తామని, అదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇలాంటి కష్టసమయంలో చేతనయితే భుజంభుజం కలిపి పనిచేయాలి తప్ప పనిచేసే వారికి తప్పుడు విమర్శలు చేయడం మనిషన్న వాడికి సరికాదని మాజీ సీఎం జగన్ రెడ్డికి చురకలు వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. స్థానిక 45వ డివిజన్ ఇన్‌ఛార్జిగా ప్రత్తిపాటిని సీఎం చంద్రబాబు నియమించారు. ఈ మేరకు విజయవాడ 45వ డివిజన్‌లోని సితార సెంటర్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, ఏకలవ్య నగర్, బ్రహ్మయ్యనగర్, భగత్‌సింగ్ నగర్‌లో విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు ప్రత్తిపాటి. సితార సెంటర్, జోజినగర్‌లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు దగ్గరుండి ఏర్పాట్లను వివరించారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు ఆహార పొట్లాలు అందేలా సమన్వయం చేస్తున్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జగన్‌రెడ్డి నిన్న హడావుడిగా వచ్చి మోకాళ్లోతు నీళ్లలో దిగి ప్రభుత్వంపై బురదజల్లడానికి వచ్చినట్లు ఉంది తప్ప కష్టాల్లో ఉన్న ప్రజలను, వరద బాధితులపై ఆయనకు ఏమాత్రం సానుభూతి ఉన్నట్లు కనిపించ లేదన్నారు. నిజానికి గత పాలకుల నిర్లక్ష్యమే ఈ వరద ముంపునకు ప్రధాన కారణం అని జగన్‌రెడ్డి డ్రైన్లు, కాల్వలను నిర్లక్ష్యం చేయడం వల్ల వచ్చిన వరద బయటకు వెళ్లకుండా విజయవాడను ముంచిందన్నారు. అలాంటిది ఇప్పుడుప్రభుత్వంపై బురదజల్లాలనే దురుద్దేశంతో హడావుడిగా బెంగళూరు నుంచి వచ్చి హడావుడి చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. పైగా నిన్న మొన్నటి వరకు రెడ్‌కార్పెట్, గ్రీన్ కార్పెట్‌ల మీద తిరిగిన ఆయన ఇప్పుడే మొట్టమొదటిసారి నీళ్లలో దిగారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు నీళ్లలో దిగి ఫొటోలకు ఫోజులిచ్చిపోయారు తప్ప కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆ పార్టీ కార్యకర్తలకు కూడా పిలుపునిచ్చిన పాపానపోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత మూడ్రోజుల నుంచి విజయవాడ కలెక్టరేట్‌లోని ఉండి బాధితులను ఆదుకోవడంపై శ్రమిస్తున్నారన్నారు. బాధితులను ఎలా ఆదుకోవాలి.. వారికి అవసరమైన ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలు ఎలా పంపాలనే దాని పైనే యంత్రాంగం మొత్తాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇవ న్నీ తెలిసీ చంద్రబాబు ఇంటి గురించి రాజకీయ విమర్శలు చేయడం చవకబారుతనం కంటే నీచంగా కనిపిస్తోందన్నారు. ఇప్పుడిప్పుడే ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి తగ్గుముఖం పడుతుందని, బుడమేరులో కూడా వరద తగ్గిందని, 24 గంటల్లో విజయవాడలో ముంపులో ఉన్న ప్రతిఒక్కరికీ ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలతో పాటు ఇతర సౌకర్యాలు ఎక్కడా లోటు లేకుండా కల్పిస్తామన్నారు. డివిజన్ల వారీగా పడవలు, ట్రాక్టర్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు, పాలు, ఔషధాలు సరఫరా చేస్తున్నామన్నారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే వారి కోసం ప్రత్యేకంగా బోటు ఏర్పాటు చేసి ఆస్పత్రికి తరలిస్తున్నామని చెప్పారు. ఆవిధంగా 24 గంటల్లోపు విజయవాడలో సాధారణ స్థితి నెలకొనే వరకు అధికార యంత్రాంగం మొత్తం బాధితుల పక్షాన, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# గ్రంధాలయాన్ని సందర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

**పోటీ పరీక్షలకు సంసిద్ధం కావడానికి కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, గ్రంధాలయంలో టాయిలెట్లు నిర్మించాలని పాఠకులు సమస్యల ఏకరవు**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 03**

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం సముపార్జించుకోని, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని శాఖ గ్రంధాలయాన్ని ఆయన సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ లక్ష్య సాధనలో గ్రంధాయాల తోడ్పాటు ఎంతో ఉందన్నారు. ప్రతీ విద్యార్థి పఠన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని, పుస్తకం మనిషిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు గ్రంధాలయంలోని పాఠకులు మర్రి రాజశేఖర్ ని కలిసి ఆనాడు మీరే ఈ సొంతభవనాన్ని సమకూర్చారంటూ అభినందనలు తెలిపి పలు సూచనలు, సమస్యలు ప్రస్తావించారు.ఆధునిక వసతులతో కూడిన సొంతభవనాన్ని నిర్మించిన ఘనత మీదేనని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అయితే ఆన్‌లైన్ పరీక్షలకు సంసిద్ధమవటానికి అవసరమైన కంప్యూటర్లు కనీసం నాలుగు ఏర్పాటు చేయాలని కోరారు. దీనితో పాటు గ్రంధాలయానికి వచ్చే పాఠకులకు టాయిలెట్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీటిని ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు. గ్రంధాలయంలో అభివృద్ది పనులు ఏమి చేపట్టడం లేదని చెప్పారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాఠకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గేరా లింకన్, బైరా వెంకట కోటి ,సాతులూరు కోటి ,మాజీ వైసిపి అధ్యక్షుడు

సుభాని,హిదయ తుల్లా,నిమ్మల మురళీకృష్ణ ,జమీర్,ఆరా సుభాని, దండా శ్రీరామ్మూర్తి ,కరీముల్లా ,హమద్ , మహబుల్లా ,జల్లెడ గణేష్ ,దేవరకొండ గోపి, లింగాల విజయ్ తదితరులు ఉన్నారు.

# రెండు లక్షల విలువైన నిత్యవసరాలు పంపిణీ చేసిన అసిస్ట్




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 03**

పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో రెండు లక్షల విలువైన నిత్యవసర సరుకులను 150 మంది ఒంటరి మహిళలకు అందజేశారు. వీరికి నిత్యవసరాల్లో భాగమైన బియ్యం, కందిపప్పు వంట నూనె గోధుమపిండి అందజేశారు. ఈ సహాయాన్ని హైదరాబాదకు చెందిన కే.ఎన్. ఏ సంస్థ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జాస్టి రంగారావు అసోసియేట్ డైరెక్టర్లు కృష్ణ హరీషు,జి సూర్యనారాయణ, విష్ణుప్రియ కోఆర్డినేటర్లు డేవిడ్, దుర్గారాణి, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం అందిస్తాం...

**పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి భరోసా నిచ్చిన ప్రత్తిపాటి**

**ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో అధికారులు పంటలు పరిశీలన**








**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 03**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల,యడ్లపాడు,చిలకలూరిపేట రూరల్ మండలలా పరిధిలో గ్రామాలలో నీటిలో మునిగిన పంట పొలాలను మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను గుర్తించాలని ఆదేశించారు వర్షాలు కారణంగా నీటిలో మునిగి పంట నష్ట పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సొలస,లింగరావు పాలెం తుబాడు.గణపవరం తదితర గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు అనంతరం ఆయా గ్రామాలలో అధిక వర్షాలకు గురై పంట నష్టపోయిన రైతులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి వారి ఆవేదనను విని చలించి పొయ్యారు. ఈ సందర్భంగా పంట నష్ట పోయిన ప్రతి రైతుకి చంద్రబాబు ప్రభుత్వం ఆదుకుంటుందని తెలుగుదేశం ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని రైతులకు భరోసా నిచ్చారు.అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను గ్రామాల వారీగా ఆయా రైతుల వివరాలను అధికారులు నమోదు చేయాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమాలలో మూడు మండలాల అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్.బండారు పల్లి సత్యనారాయణ.కామినేని సాయిబాబా.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరీముల్లా.ఆయా గ్రామాల రైతులు వివిధ హోదల్లోన్ని టీడీపి, జనసైనా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పంట పొలాలలను పరిశీలించిన.

**జాయింట్ కలెక్టర్ సూరజ్...**

ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో యడ్లపాడు మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామములో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించడానికి మంగళవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ మరియు నరసరావుపేట ఆర్డీవో స్వర్ణలత విచ్చేసి,అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ విజయశ్రీ మండల వ్యవసాయ అధికారి సరిత, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డుకు

# ఎంపికైన దాసరి గురుస్వామి

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు ప్రకటించిన జిల్లా విద్యాశాఖ అధికారిని సుభద్ర దేవి.**

**అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న దాసరి గురుస్వామి. -పాఠశాల రూపురేఖలు మార్పు చేసి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దిన దాసరి గురుస్వామి.**

**మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్, కడప జిల్లా విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మార్కా రెడ్డి తోపాటు పలువురు అభినందనలు.**

**మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని అల్లినగరం గ్రామస్తుల ఆకాంక్ష.**













**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూలు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామికి జిల్లా విద్యాశాఖ అధికారిని సుభద్ర దేవి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డుకు ఎంపిక చేశారు. దాసరి గురుస్వామి అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో గత రెండేళ్లుగా ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి నామమాత్రంగా పనిచేస్తున్న పాఠశాల దీన పరిస్థితిని అర్థం చేసుకుని ఆవేదనకు గురై న దాసరి గురుస్వామి తోటి సహచర ఉపాధ్యాయులు ,అల్లినగరం గ్రామ పెద్దల సహకారం తో గ్రామ గ్రామాన పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా ఇచ్చి విద్యార్థులందరినీ పాఠశాలకు పంపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దీనితో అల్లినగరం పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు దాసరి గురుస్వామి పై విశ్వాసం తో తమ చిన్నారులను పాఠశాలకు పంపించడం ప్రారంభించారు. దీనితో పాఠశాల విద్యార్థులతో కలకలాడుతూ పూర్వవైభవాన్ని సంతరించుకున్నది .తరచుగా ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని ,విద్యార్థులను తమ కన్న బిడ్డల వలె చూస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచనలు సలహాలు ఇస్తూ వచ్చారు. దీనితో పాఠశాలలో బాలురతోపాటు బాలికల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఒకవైపు పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూనే మరోవైపు పాఠశాల భౌతిక స్థితిని కూడా మార్పు చేయాలనే ఆశయంతో ఆయన అడుగులు వేశారు. ప్రభుత్వ సహకారంతో నాడు నేడు పథకం ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. అంతేకాక గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, స్థల దాత కుమారులైన మునగనూరి లోకేష్ గుప్తా నారాయణ గుప్తా తదితర దాతల సహకారం కూడా తీసుకొని పాఠశాల ఆవరణని, క్రీడా మైదానాన్ని, వేదికలను అత్యంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు వందలాది మొక్కలు నాటి పాఠశాల ఆభరణాన్ని ఊటీని తొలగించే పచ్చదనంతో నింపారు .పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు గోడలపై మహనీయుల చిత్రాలను వేయించారు .పాఠశాలలో రక్షిత మంచినీటి పథకాన్ని అమలు చేయించారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకంలో ఎలాంటి రాజీ పడకుండా విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనాన్ని అందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల గ్రామస్తుల అభిమానాన్ని, అభినందనలను పొందారు. స్వాతంత్ర సమరయోధుల జయంతోత్సవాలు వర్ధంతులను తోపాటు రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు తోటి ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలలో ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ అల్లినగరం పాఠశాలను మండలంలో ఇతర పాఠశాలకు ఆదర్శంగా నిలుపుతూ వచ్చారు. గతంలో కొమరోలు లోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిగా పనిచేసి, కడప జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేసి పదవి విరమణ చేసిన మార్కా రెడ్డి గత ఏడాది కొమరోలు వచ్చి వెళుతూ అల్లినగరంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణాన్ని ఊటీని తలపిస్తున్న పచ్చదనాన్ని చూసి ముగ్ధులై పాఠశాల లోపలికి వెళ్లి పాఠశాలలో అమలు జరుగుతున్న అభివృద్ధి, విద్యాభివృద్ధి విద్యార్థుల క్రమశిక్షణ తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసి ,ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని అభినందించారు. అంతేకాకుండా ఆ పాఠశాలలో గల గ్రంథాలయానికి ప్రత్యేక గ్రంథాలను కూడా బహుకరించారు. మండల, జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలు, వకృత ,వ్యాసరచన పోటీలు, టాలెంట్ టెస్టులు తదితర పోటీలకు విద్యార్థులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చి వారు బహుమతులు పొందేందుకు కృషి చేశారు. ఇక 10వ తరగతి పబ్లిక్ పురుషులలో కూడా మంచి ఫలితాలు సాధిస్తూ వచ్చారు. దీనితో పాఠశాల పేరు ప్రఖ్యాతులు జిల్లా స్థాయిలో వ్యాపించాయి. ఆ పాఠశాలను అనేక పర్యాయాలు సందర్శించిన మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్, కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ దాసరి గురుస్వామి నాయకత్వంలోని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈనెల 5వ తేదీ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని సుభద్ర దేవి అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఆ విషయం తెలియడంతో మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్ ,కడప జిల్లా విశ్రాంత వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి మార్కా రెడ్డి తోపాటు కొమరోలు మండల విద్యాశాఖ అధికారులు ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు, అల్లినగరం గ్రామ పెద్దలు ,హై స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ స్వర్ణ ప్రవీణ్, వైస్ చైర్మన్ సల్మా భాను తదితరులు జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన దాసరి గురుస్వామిని అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రమాదాలకు నెలలుగా మారిన రోడ్లపై

# గుంతలను పూడిపించిన పోలీసులు, యువకులు

**ఇటీవల రోడ్డుపై ఉన్న గుంతలో ద్విచక్ర వాహనం పడి ప్రాణాలు కోల్పోయిన బుల్లెట్ భాషా.**

**పోలీసులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలుపుతున్న ప్రయాణికులు ,వాహనదారులు.**





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 3**

ప్రమాదాలకు నెలవుగా మారిన ఆర్ అండ్ బి రోడ్డుపై ఏర్పడిన గుంతలను కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు, ఏఎస్ఐ పవన్ కుమార్ తో పాటు తాతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు స్వచ్ఛందంగా సోమ, మంగళ వారాలలో గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకున్నారు. కొమరోలు నుంచి మార్కాపురంవైపు వెళ్లే జాతీయ రహదారి లో డ్రీమ్ రెస్టారెంట్ సమీపంలోని బాలిరెడ్డి పల్లె క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలు క్రమేనా లోతుగా విశాలంగా మారి ప్రమాదాలకు నెలవుగా మారాయి. ఆ రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనాలు ఆటోలు గుంతలలో పడి అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నాయి. గత గురువారం నల్లగుంట్ల గ్రామానికి చెందిన బుల్లెట్ భాషా తన బుల్లెట్ వాహనంపై కొమరోలు వచ్చి తిరిగి నల్లగుంట్లకు వెళుతుండగా బాలిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఆర్ అండ్ బి రోడ్డుపై ఉన్న విశాలమైన గుంతలు గమనించక అందులో ద్విచక్ర వాహనం దిగడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సంఘటనలో తీవ్రంగా గాయపడిన బుల్లెట్ భాషా నంద్యాల శాంతిరాం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. అలాగే ఆర్ అండ్ బి రోడ్ల పై పలుచోట్ల కూడా గుంతులు, గోతులు ఏర్పడ్డాయి. తరచుగా జరుగుతున్న ప్రమాదాలను గమనించిన కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు, ఏఎస్ఐ పవన్ కుమార్ తోపాటు తాత్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులు కూడా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడిపించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా బాలిరెడ్డి పల్లె క్రాస్ రోడ్డు వద్ద ఏర్పడిన గుంతలతోపాటు పలుచోట్ల ఏర్పడిన గుంతలను సిమెంటు, కంకర మిశ్రమంతో పాటు గ్రావెల్ కంకర మిశ్రమంతో పూడిపించి చదును చేశారు .దీనితో వాహనదారులు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ కొమరోలు పోలీసులను తాతిరెడ్డి పల్లె గ్రామ యువకులను అభినందిస్తున్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూపరిపాలన

**నియోజకవర్గ అభివృద్ధికీ కేంద్రం సహకారం ఉంటుంది.**

**–కోలా ఆనంద్, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్**



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి. సెప్టెంబరు 03**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మంగళవారం స్థానిక పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు గడవకముందే శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అవినీతి, అక్రమాలు, ల్యాండ్, మైన్స్ దోపిడీలకు అడ్డుకట్ట వేస్తూ అవినీతి మచ్చలేని అభివృద్ధి కరమైనా ప్రజాపాలన అందిస్తున్నారని తెలియజేశారు. అందుకు నిదర్శనం శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారి ఆలయంలో గత పాలకుల తీరుతో అస్తవ్యస్తమైన ఆలయాన్ని సూక్ష్మంగా ప్రక్షాళన చేయడం, భూదందాలు, ఇసుక దోపిడీలను పూర్తిగా అరికట్టడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు. గత పాలకుల దోపిడీలకు గురైన వైసీపీ బాధితులకు న్యాయం చేయడంలో భరోసా ఇచ్చి వారికి బాసటగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడుతున్నారని కోలా ఆనంద్ అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తిని అన్ని విధాలుగా అభివృద్ధికీ ఎన్డీయే నేతలుగా సుధీర్ రెడ్డి, నేను ( కోలా ఆనంద్ ) ఎనలేని కృషి చేస్తున్నామని అందులో భాగంగా పట్టణ దాహార్తి తీర్చడానికి పట్టణ అమృత పథకం ద్వారా 24 కోట్లు రూపాయలతో టెండర్లు పిలిచారన్నారు. అలాగే 115 కోట్లు రూపాయలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు టూరిజం డెవలప్మెంట్ కోసం కేంద్ర మంత్రితో కలసి మంజూరు చేయించిన ఘనత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కే దక్కుందని కోలా ఆనంద్ తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ పాలనలో నియోజకవర్గంలో ఒక కుటుంబ పాలనలో సాగడం ద్వారా భూదందాలు, ఇసుక దోపిడీలు చేసి నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని కోలా ఆనంద్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నేడు డబుల్ ఇంజన్ సర్కారుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కోలా ఆనంద్ ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, "మీడియా ప్రతినిధులు" ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కీ శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం సహకరించాలని కోలా ఆనంద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఓబీసీమోర్చ రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జీవి అమర్నాథ్, పట్టణ ఓబీసీమోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, కందాటి మునిరాజ, ముప్పల కుమార్ నాయుడు, మన్నసముద్రం చెంగల్రాయులు రెడ్డి, భరత్ కుమార్ నాయుడు, చొక్కని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, సూర బిందు కుమార్, కృష్ణా రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, సింగమాల కుమార్, టి. చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలో పాటించకపోతే చర్యలు తప్పవు

**సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్.**







**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 03**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలను నడుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్. యం. భీమా నాయక్ సుచించారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని ఆటో డ్రైవర్లను ఆయన హెచ్చరించారు. ఆటో నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు ఆటోకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఆటో నడిపేవారు డ్రైవర్లు మద్యం, మత్తు పదాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటలలో గంజాయి, మద్యం తరలించిన, చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ భీమా నాయక్ హెచ్చరించారు. ఆటో యజమానులు ఆటోలో ప్రయాణికులకు కనిపించే విధంగా క్యూఆర్ కోడ్